## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.30-09-2024 సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 28-09-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/54- ది.30-08-2024 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/55- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజనులలో ప్రతి నిత్యము ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుటకు గాను రాష్ట్ర ప్రభుత్వము వారు 225 CNG ఆటోలను కేటాయించుట జరిగినది. సదరు CNG ఆటోల ద్వారా ప్రతినిత్యము మూడు సర్కిల్స్ పరిధిలో వారికి కేటాయించిన డివిజన్లలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుట జరుగుచున్నది. సర్కిల్-1, 2 ల పరిధిలో సేకరించిన చెత్తను అజిత్ సింగ్ నగర్ నందు గల నగరపాలక సంస్థ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించుట జరుగుచున్నది. అదే విధముగా సర్కిల్-3 పరిధిలో సేకరించిన చెత్తను ఆటోనగర్ నందు గల నగరపాలక సంస్థ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించుట జరుగుచున్నది.

మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు రూల్స్ ప్రకారం, సదరు CNG ఆటోల ద్వారా సేకరించబడిన చెత్తను వేరు చేసి జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ వారికి కంపాక్టర్ వెహికల్స్ ద్వారా చెత్తను తరలించుట జరుగుచున్నది. ఈ క్రమములో చెత్తను వేయింగ్ బ్రిడ్జి ద్వారా బరువు నిర్ధారణ చేయవలసి యున్నది. సర్కిల్-1 మరియు 2 ల పరిధిలో సేకరించిన చెత్తను బరువు నిర్ధారణ చేయుటకు అజిత్ సింగ్ నగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నందు నగరపాలక సంస్థ కు సొంతముగా వేయింగ్ బ్రిడ్జి కలదు. కానీ సర్కిల్-3 పరిధిలో వేయింగ్ బ్రిడ్జి లేనందున M/s. Mahavir weight Bridge, ఆటో నగర్ వారికి సేకరించబడిన చెత్త బరువు టన్నుకు రూ.27/-లు చొప్పున చెల్లించు పద్ధతి పై ది.25-07-2022 నుండి 2 సంవత్సరముల పాటు కేటాయించుట జరిగినది. ఇందు నిమిత్తము సగటున నెలకు రూ.1,20,000/-లు చొప్పున 2 సంవత్సరములకు షుమారుగా రూ.28,80,000/-లు ఖర్చు అగుచున్నది.

కావున సదరు వేయింగ్ బ్రిడ్జి కాంట్రాక్టు M/s. Mahavir weight Bridge, ఆటోనగర్ వారికి ది.25-07-2022 నుండి 2 సంవత్సరముల పాటు టన్నుకు రూ.27/-లు చెల్లించు పద్ధతిపై పనులను కేటాయించినందున మరియు ఇందు నిమిత్తము 2 సంవత్సరముల పాటు అగు మొత్తము ఖర్చు రూ.28,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించు విషయములో ఆఫీసు వారు తీసుకున్న నిర్ణయమును ర్యాటిపై చేయవలసినదిగా స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.F10-102200/2021)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.28, తేది.26-07-2024 నందు వాయిదా వేయడమైనది &*
*స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.34, తేది.30-08-2024 నందు వాయిదా వేయడమైనది )*

3/56- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల బి.ఆర్.టి.యస్. రోడ్డు మరియు రైవస్ కాలువ ఒడ్డున గల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం వారు తొలగించినందున సదరు ప్రాంతం తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా ఉంచుటకు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫుట్ పాత్ ను ఏర్పాటు చేయవలసిన ఆవస్యకత ఉన్నది.

కావున సదరు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫుట్ పాత్ ను ఏర్పాటు చేయుట కొరకు రూ.37.40 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing Footpath for BRTS road along Ryvas canal bund from Madhuranagar Sivalayam bridge to Padavalarevu in Works Division-II. | **37.40** |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

**(Rc.E11-112180/2024)**

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.40, తేది.30-08-2024 నందు వాయిదా వేయడమైనది)*

4/57- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల బి.ఆర్.టి.యస్. రోడ్డు మరియు రైవస్ కాలువ ఒడ్డున గల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం వారు తొలగించినందున సదరు ప్రాంతం తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా ఉంచుటకు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిన ఆవస్యకత ఉన్నది.

కావున సదరు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట కొరకు రూ.30.22 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing GI linke mesh fencing to BRTS Road along Ryvas canal bund from Madhuranagar Sivalayam bridge to Padavalarevu in Works Division-II. | **30.22** |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

**(**Rc. E**11- 112182/2024)**

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.41, తేది.30-08-2024 నందు వాయిదా వేయడమైనది)*

5/58- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు గత 6 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లను స్థాయి సంఘము వారు S.C No.S.C/**2023-2024/121, తేది.21-09-2023న ది.01-10-2023 నుండి ది.30-09-2024 వరకు కొనసాగించుటకు ఆమోదము తెలిపినారు.**

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు ప్రస్తుతము 6 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లు అనగా 1) బి. రాజ్యలక్ష్మి 2) సి.హెచ్. అహోజ్య సింగ్ సేవలు అవసరము కలదు. కావున వీరి ఇరువురికీ ఒక్కొక్కరికి నెలకు రూ.25,212/-లు చొప్పున ఇ.పి.యఫ్ @ 13% కలిపి ది.01-10-2024 నుండి ది.30-09-2025 వరకు కాంట్రాక్టు పద్దతిలో కొనసాగించుటకు రూ.6,84,000/- అంచనాలను తయారు చేసి, ఈ మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది.**

**(ఆర్.సి/సి.ఇ/ఇ ఇ–III/106605/2015)**

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.47, తేది.30-08-2024 నందు వాయిదా వేయడమైనది)***

6/**59- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్** Roc.No.**349/2015-12,** dt.**31-12-2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంటు వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన 20-08-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతి పై చేపట్టబడిన అత్యవసరమైన 24 పనులు మరియు ఆడిట్ విభాగముచే పంపబడిన ఒక పని వెరసి మొత్తము 25 పనుల వివరములు తయారు చేయడమైనది.**

**కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-2025 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 25 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.**

**(**Rc.E**11-112431/2024)**

7/6**0- విజయవాడ నగరపాలక సంస్థ లో ఆర్థిక సేవలను నిర్వహణ చేయుటకు గాను నైపుణ్యమున్న సంస్థను ఎంపిక చేయుటకు గాను నోటీసు నెం.ఆర్.సి.బి1-126450/2016, తేది.12-07-2024 ద్వారా 1 సంవత్సర కాలమునకు** RFP **పిలుచుట జరిగినది.**

**ఈ ప్రకటనకు స్పందనగా ఒక సంస్థ అనగా** M/s. P.I. Ramana & Associates Chartered Accountants **వారు పాల్గొన్నారు. అందు వారి టెండర్ ను విశ్లేషించగా** M/s. P.I. Raamana & Associates Chartered Accountants **వారు 88.00 మార్కులు సాధించినారు. వారు కోట్ చేసిన మొత్తము వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నవి.**

| S.No. | Name of firm | Amount quoted per month in Rs. | GST | Total Amount |
|---|---|---|---|---|
| **1** | M/s. P.I. Ramana & Associates Chartered Accountants. | **1,98,000-00** | **35,640-00** | **2,33,640-00** |

M/s. P.I. Ramana & Associates Chartered Accountants **వారు కోట్ చేసిన మొత్తము నెలకు రూ.2,33,640/- (**GST **తో కలుపుకొని) కాగా, 12 నెలల కాలమునకు రూ.28,03,680/- లు అగుచున్నది.**

**కావున,** M/s. P.I. Ramana & Associates Chartered Accountants **వారికి పై తెలిపిన పనిని అప్పగించుటకు మరియు 12 నెలల కాలమునకు అగు ఖర్చు రూ.28,03,680/-లను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి కేటాయించుటకు గాను ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.**

**(**Rc.B**1-126450/2016)**

**8/61- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్స్ (కె.బి.యస్. కమర్షియల్ కాంప్లెక్స్)పై నూతనముగా నిర్మించిన 2వ అంతస్తు నందలి 25 షాపులను లీజుకు కేటాయించుటకు** G.O.Ms.No.**21,** MA **&** UD **(**J2**)** Department, Dt.**18-01-2023 ప్రకారము గుడ్ విల్ మరియు నెలవారీ అద్దెలు నిర్ణయించి ది.13-09-2023, 04-10-2023, 18-10-2023న టెండర్లు పిలువగా, ఎవరూ టెండరు షెడ్యూల్ కొనుగోలు చేసియుండలేదు.**

G.O.Ms.No.**68,** MA **&** UD **(**J**1)** Dept.**,** dt.**31-05-2022 ఉత్తర్వుల ననుసరించి కె.బి.యస్. కమర్షియల్ కాంప్లెక్స్, 2వ అంతస్తు నందలి 25 షాపులకు అద్దెలను సమీప భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ ప్రకారము అద్దెలు లెక్కించి, ది.21-01-2024న గల కమీషనరు గారి ఉత్తర్వుల ప్రకారము అద్దెలు తగ్గించి ది.24-01-2024 టెండర్లు పిలిచి ది.08-02-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించబడినది. కానీ, ఈ యొక్క టెండరును ది.24-06-2024 న కమీషనరు గారు రద్దు చేయడమైనది. అందువలన తిరిగి ది.06-07-2024న టెండర్లు పిలువడమైనది.**

**సదరు టెండరు-కం-బహిరంగ వేలము నందు 17 షాపులను పాడుకొనగా, సదరు 17 షాపుల టెండర్లను స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.**SC**/2024-2025/25, ది.26-07-2024 నందు ఆమోదించడమైనది. కానీ, పై టెండరు నందు జనరల్ షాపులకు సంబంధించి ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా తప్పుగా ప్రచురితమైనది.**

| వరుస సంఖ్య | షాపు నెంబరు | టెండరు నోటిఫికేషన్ నందు తప్పుగా ప్రచురితమైన నెలసరి అద్దె రూ . | టెండరు నోటిఫికేషన్ నందు ఒప్పుగా ప్రచురితమవవలసిన నెలసరి అద్దె రూ . |
|---|---|---|---|
| **1** | **1** | **9,306/-** | **5,494/-** |
| **2** | **5** | **8,750/-** | **5,166/-** |
| **3** | **10** | **18,264/-** | **10,783/-** |

అందు పై పట్టికలో చూపిన విధముగా G.O.Ms.No.**68**, MA **&** UD **(J1)** Dept., dt.**31-05-2022** ఉత్తర్వుల ననుసరించి తగ్గించిన అద్దెల ప్రకారము షాపు నెం.1 యొక్క అద్దె రూ.9,306/-లకు బదులుగా రూ.5,494/-లుగాను, షాపు నెం.5 యొక్క అద్దె రూ.8,750/-లకు బదులుగా రూ.5,166/-లుగాను మరియు మరియు షాపు నెం.10 యొక్క అద్దె రూ.18,264/-లకు బదులుగా రూ.10,783/-గా సరిచేసి అమలు చేయుటకు కొరకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(**Rc.N**1-110676/2023 –** E.No.**43301)**

**9/62-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన క్యాంటీన్, VMC మెయిన్ ఆఫీస్ ను మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.15-09-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.19-09-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| **1** | Shaik Mahaboob Vali, S/o Shaik Jahangeer, D.No.**43-118-7**, Block No.**118**, Ajith Singh Nagar, Vijayawada-**15.** Cell No.**9059040782.** | **3,44,650/-** | **3,84,786/-** | **3,55,000/-** | **86,170/-** | హెచ్చు టెండరుదారుడు |
| **2** | Adapala Venkata Krishna Kiran, S/o Sri Ramulu, D.No.**23-35-40**/A, Satyanarayana Puram, Vijayawada-**520011.** Cell No.**9849856786.** | **3,44,650/-** | **3,48,000/-** | **3,60,000/-** | **86,200/-** | -- |

శ్రీ షేక్ మహబూబ్ వలి, S/o షేక్ జహంగీర్, టెండరుదారుడు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.3,84,786/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.40,136/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు .

కావున, శ్రీ షేక్ మహబూబ్ వలి పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున క్యాంటీన్, VMC మెయిన్ ఆఫీస్ ను సంవత్సరమునకు రూ.3,84,786/-లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.69,261/-లతో కలిపి రూ.4,54,047/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(Rc.N5-111416/2024 – E.No.62528)**

**10/63-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బియ్యపుకొట్ల బజార్, కృష్ణలంక నందలి 6 షాపులను లీజుకు కేటాయించుటకు ది.15-09-2024న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.19-09-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.1, 3 & 6లకు సింగిల్ టెండర్లు మరియు షాపు నెం.2 (SC)కు మూడు టెండర్లు దాఖలు అయినవి. షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 1 (General) | Gogula Ajay Kumar, S/o. G.Venkaiah, D.No.41-22/2-5, Maleria Hospital Road, Krishnalanka, Vijayawada-13. Cell No.9912784848. | 1,15,020/- | 1,15,929/- | 1,15,550/- | 28,755/- | 3,195/- | Highest Bidder |
| 2 | 2 (SC) | Chintaguntla Manoj, S/o Ch.Srinu, D.No.41-28/5-18, | 1,15,020/- | 2,90,000/- | 2,60,000/- | 28,755/- | 260/- | Highest Bidder |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Perayya Street, Ranigari Thota, Krishnalanka, VJA. Cell No.9121071146. | | | | | | |
| 3 | | Gonthukupudi Ramanamma, W/o G.Venkateswara Rao, D.No.13-28, Harijanavada, 13th Ward, Vuyyuru-521165. Cell No.9951969395. | 1,15,020/- | 2,19,999/- | 2,61,000/- | 28,755/- | 260/- | 2nd Bidder |
| 4 | | Puli Suvarna Raju, S/o Susindra Rao, D.No.1-378, Venkatapalem, Guntur District. Cell No.9440285698. | 1,15,020/- | 2,61,540/- | 2,61,000/- | 28,755/- | 260/- | 3rd bidder |
| 5 | 3 (General) | Gottiparthi Srinivasa Rao, S/o late G.Kondaiah, D.No.41-27-391, Old Post Office Road, Krishnalanka, VJA-13. Cell No.9392979699 | 1,15,020/- | 1,16,999/- | 1,15,999/- | 28,755/- | 3,195/- | Single Bidder |
| 6 | 6 (General) | Thatha Siva Narendra Gowda, S/o T.Sambaiah, D.No.41-22/2- | 1,15,020/- | 1,15,999/- | 1,15,700/- | 28,755/- | 3,195/- | Single Bidder |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | **47,** Annammathalli Temple Street, Krishnalanka, Vijayawada-**13.** Cell No.**9492715169** | | | | | | |

పై పట్టికలో వివరించబడిన గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేయబడిన వివరములను Column No.**5 & 6**లలో పేర్కొనబడినది.

పైన తెలియజేయబడిన Column No.**2**లో చూపబడిన షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు (Column No.**5 & 6**లో చూపబడిన) మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ **18%** మరియు **6** నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్ లతో పాటు, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.**15,000/-**ల చొప్పున నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు చెల్లించే విధముగా, తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.**9**లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్దతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(**Rc.N1-112097/2024 -- E.No.63617**)**

**11/64-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షాదీఖానా, సింగ్ నగర్ ను మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.**15-09-2024**న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.**19-09-2024**న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| **1** | Shaik Guljar Begum, W/o Shaik Gouse, D.No.**7-135, 7th** Ward, | **17,88,355/-** | **18,50,000/-** | **18,25,000/-** | **4,47,089/-** | హెచ్చు టెండరుదారురాలు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | VTC: Perecharla, Guntur District-**522005.** Cell No.**9963550913.** | | | | | |

**శ్రీమతి షేక్ గుల్జార్ బేగం,** W/o **షేక్ గౌస్, టెండరుదారురాలు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.18,50,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.61,645/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.**

**కావున, శ్రీమతి షేక్ గుల్జార్ బేగం పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున షాదీఖానా, సింగ్ నగర్ ను సంవత్సరమునకు రూ.18,50,000-/లు మరియు అమలులో ఉన్న** GST **18% రూ.3,33,000/-లతో కలిపి రూ.21,83,000/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.**

**(**Rc.N**4-112098/2024 –** E.No.**63616)**

**12/65-** **మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్** RoC.No.**349/2015**-J2, Dt.**31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి** U.O.Note Rc.E.O.A.No.**22/2018,** Dt.**13.08.2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి** Ratification **తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 151 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.**

**కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 151 పనులు రూ.602.17 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి** Ratification **ఆమోదము కొరకు ఉంచటమైనది.**

**అందు పై స్థాయి సంఘము వారి తీర్మానము నెం.** SC/**2024-2025/50,** Dt.**30-08-2024 నందు "సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు ".**

**సదరు తీర్మానము ప్రకారము 151 పనులు వివరముల పూర్తి సమాచార పట్టికను ఈ ప్రియాంబులుతో జతపరచి వర్క్స్ డివిజన్-3 నందు తీసుకున్న ముందస్తు చర్యలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.**

**(ఆర్.సి.**EE3**- 101422/2024)**

**13/66-** **విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-08-2024 నుండి ది.31-08-2024వ తేదీ వరకు ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.**

**[**Rc.E.O.A. No.**1/96 (**B**2)]**

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

**టు:**

**స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,**

**స్థాయీ సంఘ సభ్యులకు.**

**నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,**

**,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,**

**,, అందరు అధికారులకు,**

**,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,**

**,, కమీషనరు గారి టేబులునకు,**

**,, నోటీసు బోర్డునకు.**

**ది.30-09-2024వ తేదీ సోమవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

14/67- **విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని మలేరియ -II డివిజను నందు అవుట్ సోర్సింగ్ వర్కర్ (APCOS) గా, APCOS ID.No.105167842 కలిగి పనిచేయుచున్న శ్రీ మెరుగు జాన్సన్ ది.31-05-2024న అనారోగ్యము కారణముగా మరణించినారు.**

**శ్రీమతి మెరుగు నాగమణి, W/o.మెరుగు జాన్సన్ గారు తన భర్త విజయావాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ వర్కరుగా పనిచేయుచూ అనారోగ్య కారణముగా మరణించినందున, తనకు మానవతా ధృక్పదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.**

**ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy), Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/-లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్-గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.**

**కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/-లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్-గ్రేషియా)ను జనరల్ ఫండ్స్ నుండి శ్రీమతి మెరుగు నాగమణి కు చెల్లించుటకుగాను గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.**

**(ఆర్.సి.ఎఫ్**15-114516/2024)

15/68- **శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్ర కీలాద్రి విజయవాడ దసరా మహోత్సవాలు** 2024 **సంవత్సరము ది.**03.10.2024 **నుండి** 12.10.2024 **వరకు నిర్వహించుటకు గాను త్రాగు నీరు ఏర్పాట్లు చేయవలసిందిగా ది.**13.09.2024 **అన్ని లైన్ డిపార్టుమెంటు వారితో సమన్వయమై జమ్మిదొడ్డి మీటింగ్ హాల్ నందు సమావేశము నిర్వహించబడింది.**

**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.**03.10.2024 **నుండి** 12.10.2024 **వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్య లో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. సదరు భక్తుల సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుట గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల అదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.**

| SI.No | Name of the work | Estimate amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Supply of Drinking water bottles to pilgrims for Reach-1 area (Vinayaka temple) Dasara festival-2024. (Rc.E6.113689/2024) | 39.69 |
| 2 | Supply of Drinking water bottles to pilgrims for Reach-2 area (Boddu BommaCenter) Dasara festival-2024. (Rc.E6.113690/2024) | 38.98 |
| 3 | Supply of Drinking water bottles to pilgrims for Reach-3 area (Opp: Head Water works) Dasara festival-2024. (Rc.E6.113691/2024) | 38.28 |

| | | |
|---|---|---|
| 4 | Supply of Drinking water bottles to pilgrims for Reach-4 area (Ghat road) Dasara festival-2024. Rc.E6.113692/2024) | 37.57 |
| | **Total** | **154.52** |

**కావున పైన తెలిపిన అంచనాలు మరియు చేసిన పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు** 2024 **నిమిత్తము చెల్లించగలవారము అని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసి యున్నారు.**

**కావున అంచనా విలువ రూ.**154.52 **లక్షలు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయి సంఘం ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటి పై చేయవలసినదిగా కోరడమైనది.**

(Rc.E6-113691/2024)

16/69- **విజయదశమి సందర్భముగా విజయవాడ నగరము నందలి ఇంద్రకీలాద్రి పై గల కనకదుర్గమ్మ వారి గుడి నందు ప్రతి ఏటా "దసరా ఉత్సవములు" నిర్వహించబడుచున్నవి. ప్రస్తుతము అనగా** 2024 **సంవత్సరము నందు ది.**03-10-2024 నుండి ది.12-10-2024 **వరకు దసరా ఉత్సవములు నిర్వహించుటకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము ఇంద్రకీలాద్రి వారు నిర్ణయించియున్నారు.**

రాష్ట్రం లోని **నలుమూలల నుండి భక్తులు కనకదుర్గ అమ్మవారి దర్శనము నిమిత్తము ఈ** 10 **రోజులు విచ్చేయుదురు. కావున "దసరా ఉత్సవములు" ముందు రోజు నుండి పండుగ అయిన తదుపరి 2 రోజులు అనగా ది. 02-10-2024 నుండి ది. 14-10-2024 (13 రోజులు) వరకు ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ మరియు పుష్కర ఘాట్ లు, బస్ స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ నుండి ఇంద్రకీలాద్రి కొండకు వెళ్ళు మార్గములో విజయవాడ నగరపాలక సంస్థచే శానిటేషను పనులు** 24 **గంటలు అనగా మూడు షిఫ్ట్ లలో పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించవలసియున్నది.**

**ప్రతినిత్యం జరుగు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి అంతరాయము కలుగకుండా** 400 **మంది కాంట్రాక్టు వర్కర్లకు మధ్యాహ్నం షిఫ్ట్ కు గాను** (400 x 13 రోజులు x రూ.500) = **రూ.**26,00,000/- **మరియు కాంట్రాక్టర్ కమీషన్** 5% రూ.1,30,000/-**లతో కలిపి రూ.**27,30,000/- **లు అగు అంచనా వ్యయముతో ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండరు పిలుచుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతికి లోబడి గౌ. మేయరు గారు ది.**17-09-2024 **న ముందస్తుగా ఇచ్చిన ఆమోదమును ర్యాటిపై చేయుట కొరకు సమర్పించడమైనది.**

(Rc.V1-113406/2024)

17/70- విజయదశమి సందర్భముగా విజయవాడ నగరము నందలి ఇంద్రకీలాద్రి పై గల కనకదుర్గమ్మ వారి గుడి నందు ప్రతి ఏటా "దసరా ఉత్సవములు" నిర్వహించబడుచున్నవి. ప్రస్తుతము అనగా 2024 సంవత్సరము నందు ది.03-10-2024 నుండి ది.12-10-2024 వరకు దసరా ఉత్సవములు నిర్వహించుటకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము ఇంద్రకీలాద్రి వారు నిర్ణయించియున్నారు.

రాష్ట్రం లోని నలుమూలల నుండి భక్తులు కనకదుర్గ అమ్మవారి దర్శనము నిమిత్తము ఈ 10 రోజులు విచ్చేయుదురు. కావున "దసరా ఉత్సవములు" ముందు రోజు నుండి పండుగ అయిన తదుపరి 2 రోజులు అనగా ది.02-10-2024 నుండి ది.14-10-2024 (13 రోజులు) వరకు ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ మరియు పుష్కర ఘాట్ లు, బస్ స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ నుండి ఇంద్రకీలాద్రి కొండకు వెళ్ళు మార్గములో విజయవాడ నగరపాలక సంస్థచే శానిటేషను పనులు 24 గంటలు అనగా మూడు షిఫ్టు లలో పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించవలసియున్నది.

ప్రతినిత్యం జరుగు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి అంతరాయము కలుగకుండా 400 మంది కాంట్రాక్టు వర్కర్లకు మధ్యాహ్నం షిఫ్టుకు గాను (400 x 13 రోజులు x రూ.500) = రూ.26,00,000/- మరియు కాంట్రాక్టర్ కమిషన్ 5% రూ.1,30,000/-లతో **కలిపి** రూ.27,30,000/- లు అగు అంచనా వ్యయముతో ఇ-ప్రొక్యుర్మెంట్ ద్వారా టెండరు పిలుచుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతికి లోబడి గౌ. మేయరు గారు ది.17-09-2024 న ముందస్తుగా ఇచ్చిన ఆమోదమును ర్యాటిఫై చేయుట కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-113404/2024)

18/71- విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ సర్కిళ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ పైప్‌లైన్‌లు, **మ్యాన్‌హోల్స్** మరియు యు.జి.డి పంపింగ్ స్టేషన్ల నిర్వహణ జరుగుచున్నది. అందులో భాగంగా ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ (ఎయిర్ టెక్ మెషిన్ వాహనాలు) ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

ఇందు నిమిత్తము అధికారుల సూచనను అనుసరించి సదరు డ్రైనేజ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించుట నిమిత్తము 15 FC Grants -FY 2021-22-Tied Grant – Urban Drinking water supply sewerage & Solid Waste Management (SWM) గ్రాంట్ నందు కొనుగోలు చేసిన 3 సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ లలో సర్కిల్-I నకు కేటాయించిన ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను 2 సంవత్సరాల కాలపరిమితి పై సర్కిల్-1 పరిధిలో ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ చేయుటకు గాను కొటేషన్ ఆధారముగా తయారుచేయబడిన అంచనాలు క్రింద పొందుపరచడమైనది.

| **క్రమ సంఖ్య** | **పని వివరములు** | **అంచనా మొత్తము రూ.** |
|---|---|---|
| 1 | 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ప్రాంతంలో 2 సంవత్సరాల కాలపరిమితికి | |
| | **(2 సంవత్సరాలు X 312 రోజులు / షిఫ్టు = 624 రోజులు / షిఫ్టు**<br>**624 రోజులు / షిఫ్టు x రూ. 6,000/- ఒక రోజు / షిఫ్ట్ కు = రూ. 37,44,000.00** | **37,44,000.00** |

కావున 2 సంవత్సరాల ఆపరేషన్ మరియు నిర్వహణ కాలపరిమితికి విజయవాడ పరిధిలో గల సర్కిల్ -1 నకు ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా రూ.37,44,000.00 పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు టెండర్ పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-114855/2024)

19/72- విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ సర్కిళ్ళలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ పైప్‌లైన్‌లు, **మ్యాన్‌హోల్స్** మరియు యు.జి.డి పంపింగ్ స్టేషన్ల నిర్వహణ జరుగుచున్నది. అందులో భాగంగా ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ (ఎయిర్ టెక్ మెషిన్ వాహనాలు) ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

ఇందు నిమిత్తము అధికారుల సూచనను అనుసరించి సదరు డ్రైనేజ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించుట నిమిత్తము 15 FC Grants-FY 2021-22-Tied Grant – Urban Drinking water supply sewerage & Solid Waste Management (SWM) గ్రాంట్ నందు కొనుగోలు చేసిన 3 సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ లలో సర్కిల్-II నకు కేటాయించిన ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను 2 సంవత్సరాల కాలపరిమితి పై సర్కిల్-II పరిధిలో ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ చేయుటకు గాను కొటేషన్ ఆధారముగా తయారుచేయబడిన అంచనా క్రింద పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము రూ. |
|---|---|---|
| 1 | 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ - II ప్రాంతంలో 2 సంవత్సరాల కాలపరిమితికి | |
| | **(2 సంవత్సరాలు X 312 రోజులు / షిఫ్టు = 624 రోజులు / షిఫ్టు 624 రోజులు / షిఫ్టు x రూ. 6,000/- ఒక రోజు / షిఫ్ట్ కు = రూ. 37,44,000.00** | **37,44,000.00** |

కావున 2 సంవత్సరాల ఆపరేషన్ మరియు నిర్వహణ కాలపరిమితికి విజయవాడ పరిధిలో గల సర్కిల్-II నకు ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా రూ.37,44,000.00 పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు టెండర్ పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-114851/2024)

20/73- విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ సర్కిళ్ళలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ పైప్‌లైన్‌లు, **మ్యాన్‌హోల్స్** మరియు యు.జి.డి పంపింగ్ స్టేషన్ల నిర్వహణ జరుగుచున్నది. అందులో భాగంగా ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ (ఎయిర్ టెక్ మెషిన్ వాహనాలు) ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

ఇందు నిమిత్తము అధికారుల సూచనను అనుసరించి సదరు డ్రైనేజ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించుట నిమిత్తము 15 FC Grants-FY 2021-22-Tied Grant – Urban Drinking water supply sewerage & Solid Waste Management (SWM) గ్రాంట్ నందు కొనుగోలు చేసిన 3 సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ లలో సర్కిల్-III నకు కేటాయించిన ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను 2 సంవత్సరాల కాలపరిమితి పై సర్కిల్-III పరిధిలో ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ చేయుటకు గాను కొటేషన్ ఆధారముగా తయారుచేయబడిన అంచనా క్రింద పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము రూ. |
|---|---|---|
| 1 | 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ ను ఆపరేషన్ మరియు నిర్వహణ విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III ప్రాంతంలో 2 సంవత్సరాల కాలపరిమితికి | |
| | **(2 సంవత్సరాలు X 312 రోజులు / షిఫ్టు = 624 రోజులు / షిఫ్టు 624 రోజులు / షిఫ్టు x రూ.6,000/- ఒక రోజు / షిఫ్ట్ కు = రూ. 37,44,000.00** | **37,44,000.00** |

కావున 2 సంవత్సరాల ఆపరేషన్ మరియు నిర్వహణ కాలపరిమితికి విజయవాడ పరిధిలో గల సర్కిల్ -III నకు ఒక 8 కెఎల్ కెపాసిటీ గల ట్రక్ మౌంటెడ్ సీవర్ కమ్ జెట్టింగ్ మెషిన్ టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా రూ.37,44,000.00 పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు టెండర్ పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-114853/2024)

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 30-09-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.30-09-2024 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.30-09-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/54 | ధృవీకరించడమైనది. |
| 2/55 | తిరస్కరించడమైనది. |
| 3/56 | ఆమోదించడమైనది. |
| 4/57 | ఆమోదించడమైనది. |
| 5/58 | ఆమోదించడమైనది. |
| 6/59 | వాయిదా వేయడమైనది. |
| 7/60 | ఆమోదించడమైనది. |
| 8/61 | ఆమోదించడమైనది. |
| 9/62 | ఆమోదించడమైనది. |
| 10/63 | ఆమోదించడమైనది. |
| 11/64 | ఆమోదించడమైనది. |
| 12/65 | వాయిదా వేయడమైనది. |
| 13/66 | రికార్డు చేయడమైనది. |

| | **Additional Agenda** : |
|---|---|
| 14/67 | ఆమోదించడమైనది. |
| 15/68 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16/69 | ర్యాటిఫై చేయడమైనది. |
| 17/70 | ర్యాటిఫై చేయడమైనది. |
| 18/71 | ఆమోదించడమైనది. |
| 19/72 | ఆమోదించడమైనది. |
| 20/73 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 13/66 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2024 నుండి 31-8-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-8-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-8-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 37,62,66,393 | 13,49,80,505 | 51,12,46,898 | 34,53,71,481 | 16,58,75,417 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 96,92,575 | 88,61,633 | 1,85,54,208 | 1,07,68,135 | 77,86,073 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 63,33,10,405 | 7,78,70,548 | 71,11,80,953 | 58,20,20,468 | 12,91,60,485 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,19,74,324 | 0 | 5,19,74,324 | 0 | 5,19,74,324 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 206,16,56,572 | 0 | 206,16,56,572 | 0 | 206,16,56,572 |
| 6 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 1,18,60,591 | 0 | 1,18,60,591 | 0 | 1,18,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 3,45,07,857 | 0 | 3,45,07,857 | 1,13,53,786 | 2,31,54,071 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 5,43,355 | 0 | 5,43,355 | 0 | 5,43,355 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2024 నుండి 31-8-2024 వ తెది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1-8-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-8-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యస్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | 12,55,838 | | 12,55,838 | 0 | 12,55,838 |

## 1-8-2024 నుండి 31-8-2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక

(3)

| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | పన్నులు | 9,87,24,640 |
| 2 | ఇతర పన్నులు | 5,03,77,547 |
| 3 | వృత్తి పన్ను | 2,18,82,884 |
| 4 | ఇతరములు | 4,18,65,982 |
| | మొత్తం | 21,28,51,053 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 25,77,20,142 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 38,33,151 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటి మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,36,500 |
| 4 | సిబ్బంది జీత భత్యములు | 50,94,684 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,51,241 |
| 6 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 76,803 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 46,38,619 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 27,67,477 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 1,54,952 |
| 10 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 29,39,432 |
| 11 | పి. అర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 25,000 |
| 12 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 68,73,890 |
| 13 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 35,32,692 |
| 14 | ఎస్టేట్ సెక్షన్ "సి" బిల్లులు | 4,67,805 |
| 15 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సి" బిల్లులు | 13,80,383 |
| 16 | హార్టికల్చర్ సెక్షన్ "సి" బిల్లులు | 71,000 |
| 17 | విద్యా శాఖ "సి" బిల్లులు | 47,792 |
| 18 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 46,941 |
| 19 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 5,56,484 |
| 20 | "సి" సెక్షన్ "సి" బిల్లులు | 1,77,000 |
| 21 | స్పోర్ట్స్ సెక్షన్ "సి" బిల్లులు | 1,79,301 |
| 22 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 19,00,000 |
| 23 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 25,97,404 |
| 24 | టెలిఫోన్ బిల్లులు | 2,59,690 |
| 25 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,72,95,105 |
| 26 | పెట్రోల్ కొనుగోలు | 10,65,304 |
| 27 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,28,060 |
| 28 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 22,15,020 |
| 29 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 25,63,906 |
| 30 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 31 | యస్ బి ఐ లోన్ చెల్లింపులు | 49,75,000 |
| 32 | హడ్కో లోన్ చెల్లింపులు | 89,61,003 |
| | మొత్తము | **34,53,71,481** |

(4)

| | | |
|---|---|---|
| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 1-8-2024 నుండి 31-8-2024 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | ఎల్ టి సి సి & హెచ్ టి సి సి వారికి చెల్లింపులు | 37,92,51,053 |
| 2 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 20,27,69,415 |
| | మొత్తము | **58,20,20,468** |

సం./- ఎస్.ఎస్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

28/9/24
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

28/9/24
H31/C

28/9/24
Supdt.

| Sl. No. | Vr. No. | Name | Description | Amount |
|---|---|---|---|---|
| | | **1-8-2024 నుండి 31-8-2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక** | | |
| | | **ENGINEERING SECTION "C" BILLS** | | |
| 1 | 2431 | D.VIMALA | Contingent charges for the electrical maintenance of municipal institutions | 154952 |
| | | | **TOTAL** | **1,54,952** |
| | | | | |
| | | **VEHICLE DEPOT "C" BILLS** | | |
| 1 | 1839 | JASPER INDUSTRIES PVT LTD | Engine repair work for the vehicle AP 16 TJ 6936 mini jetting machine | 195460 |
| 2 | 1997 | VADDADI SURESH | Engage of 6000ltrs capacitysuction cum jetting vehicle and salaries | 309684 |
| 3 | 2075 | J T ENTERPRISES | Supply, delivery and fixing cross beams for new weight bridge platformstructure support at out gatein Ajithsinghnagar transfer station | 46514 |
| 4 | 2221 | APS AGRO INDUSTRIES DEVELOPMENT CORPORATION LTD | Advance for supply and delivery of JK/Apolo make various sizes of tyres, tubes with flaps & Batteries for sanitation to vehicle depot | 1925459 |
| 5 | 1343 | RAMCOR | Providing Engine Rebore and other related repairs to AP16 TJ 5725 Small Compactor Vehicle | 237735 |
| 6 | 1344 | A R K TYRE WORKS | Soare parts and repair work for the month of May 2023 2nd part | 112290 |
| 7 | 1345 | A R K TYRE WORKS | Spare parts and repair work for the month of May 2023 1st part ( 2 Files) | 112290 |
| | | | **TOTAL** | **29,39,432** |
| | | **PRO "C" BILLS** | | |
| 1 | 2430 | K V V MOHANA RAJA | Advance towards celebration of Indipendence day on August-15-2024 | 25000 |
| | | | **TOTAL** | **25,000** |
| | | | | |
| | | **VOICE "C" BILLS** | | |
| 1 | 1796 | ATRIA CONVERGENCE TECHNOLOGIES PRIVATE LIMITED | Providing inter net connection to Vinayghar Appartment Brundavan colony | 4168 |
| 2 | 1800 | EVOLGENCE TELECOM SYSTEMS PVT LTD | Teleconference charges | 370105 |
| 3 | 1801 | THE ADVANCED COMMUNICATION SYSTEMS & SERVICES | Providing Annual maintenance service to 17 Bio metric devices in VMC | 24650 |
| 4 | 1871 | CTS TECHNOLOGIES | Supply of 15 canon cartridges, 5 Canon cartridges, 2 logictech web cameras and 2 finger print scanners to registration cell, old building VMC | 95749 |
| 5 | 1872 | CTS TECHNOLOGIES | Supply of 20 laptops on monthly rental basis to registration cell in VMC New buiding in VMC for the period from7-12-2023 TO 6-1-2024 | 64960 |
| 6 | 1922 | CTS TECHNOLOGIES | Providing annual maintenance service to VMC for the period from 18-10-2023 to 17-01-2024 and extended period 18-1-2024 to 17-3-2024 | 719174 |
| 7 | 2015 | CTS TECHNOLOGIES | Supply of 20 laptops on monthly rental basis to registration cell in VMC New buiding in VMC for the period from 7-8-2023 to 6-10-2023 | 129920 |
| 8 | 2016 | CTS TECHNOLOGIES | Supply of cartridges to various sections in VMC | 172132 |
| 9 | 2017 | R K COMPUTERS | Supply of three Aspire3/ Ryzen3/8 GB Ram /512 SSD / Win 10 make Acer laptops to three Circle offices, VMC | 89507 |
| 10 | 2092 | CTS TECHNOLOGIES | Supply of 20 laptops on monthly hired basis to registration cell in VMC (New building), hire charges for the period from 7-10-2023 to 6-12-2023. VOICE - 111213/2023 | 129920 |
| 11 | 2093 | CTS TECHNOLOGIES | Supply of cartridges to various sections in VMC | 273478 |

| | | | | |
|---|---|---|---|---|
| 12 | 2183 | NAVAKUSAL SOLUTIONS AND SERVICES | Supply of HP Colour 206A Color cartridges to VMC | 148195 |
| 13 | 2242 | CTS TECHNOLOGIES | Repair the ward secretariat desktops and printers, VMC | 115508 |
| 14 | 2243 | CTS TECHNOLOGIES | Supply of cartridges, thumb devices, finger print scanners and IRIS Scanners to registration cell (Old building) VMC | 190259 |
| 15 | 2244 | CTS TECHNOLOGIES | Supply of 20 laptops on monthly rental basis to registration cell in VMC New buiding in VMC for the period from 7-4-2024 TO 6-6-2024 | 127680 |
| 16 | 2245 | CTS TECHNOLOGIES | Repairs the ward secretariat destops and printers VMC VOICE-105582/2023 | 65275 |
| 17 | 2246 | CTS TECHNOLOGIES | Supply of 20 Laptops on monthy hired basis to registration cell in VMC (New building), hire charges for the period from 7.1.2024 to 6.2.2024 | 64960 |
| 18 | 2247 | CTS TECHNOLOGIES | Supply of MS Office 365- 6 users and 10 users to VMC | 20300 |
| 19 | 2248 | CTS TECHNOLOGIES | Laying of network cables and instalation of network items in Health section | 44660 |
| 20 | 2249 | CTS TECHNOLOGIES | Supply of 20 laptops on monthly rental basis to registration cell in VMC New buiding in VMC for the period from 7-2-2024 TO 6-4-2024 | 129920 |
| 21 | 2250 | CTS TECHNOLOGIES | Supply of printer carridges to various sections in VMC. VOICE-111213/2023 | 295944 |
| 22 | 2251 | CTS TECHNOLOGIES | Repair the ward secretariat desktops and printers, VMC | 80119 |
| 23 | 2252 | SREE SOLUTIONS AND SERVISES | Repair the ward scretariat desktops and printers. VOICE -105582/2023 | **51708** |
| 24 | 2253 | CTS TECHNOLOGIES | Towards repair the Ward Secretariat Desktops and printers, VMC | 94668 |
| 25 | 2432 | EXCELL MEDIA PVT LTD | Providing internet connection to Indira Gandhi Municipal Corporation Stadium MG road 5-8-2024 to 4-8-2025 | 11540 |
| 26 | 2433 | EXCELL MEDIA PVT LTD | Providing internet connection to Tummalapalli Kalashatram and Ambedkar park 10-8-2024 to 10-8-2025 | 18193 |
| | | | **TOTAL** | **35,32,692** |
| | | | | |
| | | | **ESTATE "C" BILLS** | |
| 1 | 1929 | M V SRIHARI RAO | **Training of ward secretaries adjustment bill** | 14900 |
| 2 | 2214 | V PRAVEEN KUMAR | Meeting the expenditure for arranging refreshments to the Standing Committee meetings on 28-2-2024 & 26-6-2024 | 15500 |
| 3 | 2215 | V PRAVEEN KUMAR | Incurring the expenditure for arranging refreshments and Stationary to the Peshi of Principal Secretary to Government, MA & UD Department AP Secretariat | 101700 |
| 4 | 2216 | V PRAVEEN KUMAR | Arranging the 150 No. of paper roll bundle boxes to maintenances of Rajiv Gandhi Park & Ambedkar park ticket counters in a transparent manner | 78000 |
| 5 | 2218 | AR CONTRACTS | Supply of Food to the 450 Nos of RTC drivers and staff & VMC Staff on 28.09.2023 in connection with vahanamitra programme on 29.09.2023 | 74845 |
| 6 | 2226 | V PRAVEEN KUMAR | Providing Samosas in 14th National voters day | 14000 |
| 7 | 2227 | D V SATYANARAYANA | Arranging the food to Government programmes | 77350 |
| 8 | 2228 | V PRAVEEN KUMAR | Providing lunch to Election of Standing committee | 33000 |
| 9 | 2229 | V PRAVEEN KUMAR | Arrainging refreshments to successful conduct of general election -2024 | 58510 |
| | | | **TOTAL** | **4,67,805** |

| | | | | |
|---|---|---|---|---|
| 1 | 2076 | RNIT SOLUTIONS AND SERVICES LTD | Implementation of Real Time Facial Recognition Attendance Management System ot VMC field staff (Software Customization & Enrolment)" for the period of the 4 months i.e., Dec-2022 to Mar-2023 under VMC | 370000 |
| 2 | 2095 | GRACE GRAPHICS | Printing and supply of sticker posters and pamphlets regarding the single use plastic ban and alternatives in Vijayawada urban areas under VMC | 194040 |
| 3 | 2096 | GRACE GRAPHICS | Printing and supply of Diarrhoea & Dengue 2024 awareness campaign 1/8th pamphlets (B/B, four-color printing, 90 gsm art paper) in Vijayawada Urban areas under VMC | 147000 |
| 4 | 2097 | RNIT SOLUTIONS AND SERVICES LTD | Real Time Facial Recognition Attendance Management System in VMC" field workers for the period of 4 months i.e., Sep-23 to Dec-23 (Software Customization & Enrolment under VMC | 388643 |
| 5 | 2098 | RNIT SOLUTIONS AND SERVICES LTD | Real Time Facial Recognition Attendance Management System in VMC" field workers for the period of 2 months i.e., January2024 to Feb-2024 (Software Customization & Enrolment under VMC | 163324 |
| 6 | 2389 | VIBHA ADS | Procurement of print and flexi banners | 117376 |
| | | | **TOTAL** | **13,80,383** |
| | | | | |
| | | | **HEALTH SECTION "C" BILLS** | |
| 1 | 1827 | THE INDIAN MEDICAL PRACTITIONERS COOP PHARMACY AND STORES LTD | Cost of Ayurvedic medicines supplied to the 14 Nos of VMC dispensaries | 839151 |
| 2 | 1924 | SAJJA BUJJAMMA | Cost for catching 1178 monkeys in various divisions from 9-4-2024 to 24-4-2024 at Rs.850/- per monkey | 981274 |
| 3 | 1925 | DINARA SIVAAIAH | Cost for catching 1064 monkeys in various divisions from 11-4-2024 to 4-5-2024 at Rs.850/- per monkey | 886312 |
| 4 | 2081 | LEPAKSHI HANDICRAFTS EMPORIUM | Supply of sarees, blouses,khaki cloth, towel, coconutoil and washing soaps | 1595384 |
| 5 | 2443 | RADHA KRISHNA ENTERPRISES | Payment of ML Oil, BTI Powder and Larvik 25 (Nduram power) spraying charges | 356640 |
| 6 | 2461 | NAVODAYA VET SOCIETY | Payment of ABC charges for 1039 Nos stray dogs @ 1350 per dog | 374597 |
| 7 | 2475 | THE KRISHNA DISTRICT COOPERATIVE MARKETING SOCIETY LTD | Payment for supplied 3750 kgs of Malathin Technical | 1840532 |
| | | | **TOTAL** | **68,73,890** |
| | | | | |
| | | | **ADH Section C-Bills** | |
| 1 | 1798 | NAGARJUNA NAGAR COLONY PARK COMMITTEE | Park maintenance Charges | 12000 |
| 2 | 1799 | VETERINARY COLONY PARK ABHIVRUDHI COMMITTEE | Park maintenance Charges | 12000 |
| 3 | 2090 | NAGARJUNA NAGAR COLONY PARK COMMITTEE | Park maintenance Charges | 6000 |
| 4 | 2091 | VETERINARY COLONY PARK ABHIVRUDHI COMMITTEE | park maintenance | 6000 |

| | | | | |
|---|---|---|---|---|
| 5 | 2452 | DEVARAKONDA SATYANARAYANA | 133th birthday celebration of Dr.B.R.Ambedkar on 14-4-2024 declares as State Level Function at NTR district, Vijayawada- Floral decoration to Dr.B.R.Ambedkar statue at opposite to Thummalapalli Kalakshetram on 14-4-2024 in 36th division of Circle-II area | 15000 |
| 6 | 2453 | DEVARAKONDA SATYANARAYANA | Birthday celebration of Dr.Babu Jagjivan Ram on 5-4-2024 declared as State Level Function at NTR district, Vijayawada- Floral decoration to Dr.Babu Jagjivan Ram Statue at Ramavarappadu Ring on 4-4-2024 in 1st division of Circle-III area | 20000 |
| | | | TOTAL | 71,000 |
| | | | | |
| | | | K SECTION "C" BILLS | |
| 1 | 2013 | JVN REDDY | Xerox copier K Section | 47792 |
| | | | TOTAL | 47,792 |
| | | | | |
| | | | TOWN PLANNING SECTION "C" BILLS | |
| 1 | 1986 | CH HEMA NAGINI | Refund of LRS amount | 5,56,484 |
| | | | TOTAL | 5,56,484 |
| | | | | |
| | | | C SECTION "C" BILLS | |
| 1 | 2094 | NEEM ENTERPRISES | Installation and transportation of 6 Nos of EVMs Ballons display size 15/5 in the prescribed places | 177000 |
| | | | TOTAL | 1,77,000 |
| | | | | |
| | | | SPORTS SECTION SECTION "C" BILLS | |
| 1 | 2420 | SRI SRINIVASA SECURITY SERVICES | Providing house keeping service charges for Rooms, Common areas & toilets etc., in Chennupati Ramakotaia MC Indoor stadium and DRR Incoor Stadium for the month of July-2024 | 179301 |
| | | | TOTAL | 1,79,301 |